www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 18 మే 2023
5
వైఎస్ఆర్

ఆహారపు అలవాట్లతో గుండె జబ్బులు నివారించొచ్చు

కడప అర్బన్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగుచున్న వేసవి శిక్షణా శిబిరం 10వ రోజున సివి రామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి గ్రంథలయంలో వేసవి వినోదం బాలల కార్యక్రమంలో వ్యక్తి జీవనశైలిలో మార్పులు గుండె సంబంధించి జబ్బులు నివారణోపాయాలు సంబంధించి ఛాయా చిత్రప్రదర్శన ద్వారా విద్యార్థులకు గుండె సంబంధ జబ్బుల పై వివరించారు. మనిషిలో ఆహారపు అలవాట్లులలో మార్పులు, శారీరక వ్యాయామాలు తో కొంతవరకు గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చని అయన చెప్పారు. విద్యర్థుల చేత గుండెకుసంబందించిన రంగుల బొమ్మలు గీయించి నినాదాలు రాయించారు. రోజువారీ శిక్షణా తరగతులు డ్రాయింగ్, క్రాఫ్ట్, కథలు, డాన్స్ కార్యక్రమాలు కొనసాగించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్స్ సుబ్రమణ్యం, జేమ్స్, నవాబ్ జాన్, సిబ్బంది శ్రీనివాసులు,రామ్ ప్రతాప్,నాగలక్ష్మి, సుబ్బమ్మ, హరి కృష్ణ, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మలమల మాడిన జిల్లా
9 మండలాల్లో వడగాల్పులు
ఉక్కిరిబిక్కిరైన జనం
కర్ఫ్యూను తలపించిన కడప

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

జిల్లాపై సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించాడు. బుధవారం భానుడు భూగోళంపై నేరుగా నిప్పులు చిమ్మడంతో జిల్లా భగభగ మండింది. నిప్పుల కొలమిని తలపించింది .సెగలుగక్కిన భానుడి తాపానికి జిల్లా జనం ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఉదయం 10 గంటల నుండి రోడ్లపై ఎవడెందుకు జడుసుకున్నారు. ఎక్కడ కాస్తా నుండి కనిపిస్తే అక్కకి సేపు ఆగి పోతూ కనిపించారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటికి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది .ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల దాకా కూడా వడ గాల్పు వీయడంతో జిల్లా తల్లడిల్లింది. గతంలో ఇంతటి వడగాల్పులు ఎప్పుడూ వీయలేన్నంతగా భయభ్రాంతులకు గురిచేశాయి. జిల్లాలో 9 మండలాల్లో వడగలుపులు తీవ్ర ప్రభావం చూపాయి. రాష్ట్రంలో మొత్తం 20 మండలాల్లో వాడు గాల్పులు వీస్తే ఒక్క కడప జిల్లాలోని తొమ్మిది మండలాల్లో ఈ తీవ్రత నెల కొనడం జిల్లా వాసులను ఆందోళనకు గురి చేసింది.

మండిన మండలాలు : భానుడి తాపానికి జిల్లాలో 9 మండలాలు మల మల మాడయి. తీవ్రంగా ఉష్ణోగ్రతలు నమోదయి, వడగాల్పులతో ఉక్కిరి బిక్కిరి చేసిన మండలాల్లో చాపాడు మండలంలో 42.7 డిగ్రీలు, కమలాపురం మండలంలో 42.5 డిగ్రీలు, ముద్దనూరు మండలంలో 41.8 డిగ్రీలు, పెద్దముడియం మండలంలో 42.7 డిగ్రీలు ప్రొద్దుటూరు మండలంలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వల్లూరు మండలంలో 42.5 డిగ్రీలు, వీరపునాయునిపల్లె మండలంలో 41.9 డిగ్రీలు, వేంపల్లి మండలంలో 41.3 డిగ్రీలు, ఎర్రగుంట్ల మండలంలో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా జిల్లాలోని అన్ని మండలాల్లో కూడా 40 డిగ్రీలకు తగ్గకుండా ఉష్ణోగ్రత నమోదయింది. ఉష్ణోగ్రతతో పాటు వడగాలులు వీయడంతో జనం బెంబేలెత్తారు.

లికర్ఫ్యూను తలపించిన కడప

వడగాల్పులతో సెగలుగక్కిన బానుడి ప్రతాపానికి కడప నగరం కర్ఫ్యూను తలపించింది. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం మూడు గంటలకు కడప రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. రోడ్లపై తిరిగేందుకు జనం బెంబేలుత్తారు. సాయంత్రం మూడు నుంచి కొద్దిగా కొద్దిగా బయటకు వచ్చారు. సాయంత్రం 5 గంటల నుంచి రోడ్లపై జనం కనిపించారు. ఉదయం పది నుంచే వేడి మొదలు కావడంతో 11 గంటలకే పనులు ముగించుకుని జనం ఇళ్లకు చేరుకున్న పరిస్థితులు కలిగించాయి. కడప నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు మధ్యాహ్నం భోజనానికి ఇండ్లకు వచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయింది. మధ్యాహ్నం రోడ్లపై వారు కూడా కనిపించలేదు. పొట్ట కూటి కోసం చిరు వ్యాపారాలు చేసుకునే వారు, గొడుగులు ఏర్పాటు చేసుకోవడం ,తోపుడు బండ్లపై పరదాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నిప్పులు చెరిగిన బానుడి తాపం నుంచి బయటపడే ప్రయత్నం చేశారు. కడపలో ఏ రోడ్డు చూసినా ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. గత నాలుగైదు రోజులుగా కాస్తున్న ఎండల తీవ్రతకు జనం ముందు జాగ్రత్తగా బయటకు రావడం మానేశారు. వడదెబ్బలకు గురి కాకుండా శీతల పానీయాలు తీసుకోవడం, బయటికి వస్తే గొడుగులు వాడడం, వీలైనంతవరకు మధ్యాహ్నం పూట బయటికి రాకుండా ఉండడంతో పాటు ప్రయాణాలను కూడా నిలిపి వేసుకున్నారు. ఒకవేళ ప్రయాణించాల్సి వచ్చినా ఉదయం 10 లోపు గాని సాయంత్రం ఐదు గంటల తర్వాత గాని ప్రయాణాలు చేస్తున్నారు. కడప నగరమే కాదు, పొద్దుటూరు మైదుకూరు జమ్మలమడుగు ఇలాంటి పట్టణాలతో పాటు, వీధుల్లో కూడా జనం మధ్యాహ్నం కనిపించనంత ఎండ తీవ్రత జనాన్ని బెంబేలెత్తించింది. ఈ ఎండలు ఇలాగే కొద్ది రోజులు కొనసాగితే వడదెబ్బ మ ృతులు నమోదు అయ్యే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు .ప్రజలు కూడా ప్రజలు కూడా ఎండ తీవ్రత నుంచి బయట ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్తితి ఏర్పడింది.

పేదల ఇళ్ల స్థలాల కోసం భూపోరాటం

అడ్డుకునేందుకు యత్నించిన రెవెన్యూ అధికారులు, పోలీసులు
ఎదురుతిరిగిన ప్రజలు, నాయకులు

ప్రజాశక్తి-గోపవరం

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎర్రజెండాలు పాతారు. మండలంలోని పిపి కుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి అయిన సర్వే నెంబర్ 1603లో అర్హులైన పేదలతో కలిసి ఎర్రజెండాలు పాతి భూ పోరాటం చేశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీసుల సాయంతో అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ప్రజలు, సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎదరుతిరిగారు. అధికారులు, నాయకులకు వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వ భూమిలో అధికారుల అనుమతి

భూ పోరాటాన్ని అడ్డుకునేందుకు యత్నిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు

భూపోరాటంలో కంప చెట్లు తొలగిస్తున్న నాయకులు

లేకుండా ఆక్రమణలకు పాల్పడడం చట్ట విరుద్ధమని ఈ పోరాటానికి కారకులైన వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, అన్వేష్ నాయకులు వెంకటేష్, సిపిఎం మండల పార్టీ నాయకులు ఖాదర్ బాషా, పెంచలయ్య తదితరులను ఆర్‌డిఒ పిలుస్తున్నారని ఎస్ఐ చంద్రశేఖర్, తహశీల్దార్ దామోదర్‌రెడ్డి పిలుచుకువెళ్లారు. 12.30 గంటలకు ఆర్‌డిఒ ఆఫీసుకు వెళ్లిన నాయకులను ఆర్‌డిఒ సమావేశం ఉందంటూ గంటల తరబడి నిరీక్షింపజేశారు. అక్కడి నుంచి పోలీస్‌స్టేషన్‌కు నాయకులను తీసుకెళ్లారు. సాయంత్రం 5 గంటలకు అయినా ఆర్‌డిఒ వెంకటరమణ వద్దకు తీసుకెళ్లలేదు. నాయకులతో చర్చలు జరిపారు. దరఖాస్తు చేసుకుంటే ఇంటి స్థలాలు ఇస్తామని ఆర్‌డిఒ చెప్పారు. స్థలం అనుకూలంగా ఉండే చోట ఇస్తామని చెప్పారు. ప్రజలు కోరుకున్న చోట ఇచ్చేందుకు వీలుకాదన్నారు. దీనికి నాయకులు ఒప్పుకోలేదు. యోగ్యమైన చోట పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. భూ పోరాటం చేశారని సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులపై ఆర్‌డిఒ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తర్వాత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

ఎఫ్‌యూ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కడప అర్బన్

డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, అర్బన్ రీజనల్ ప్లానింగ్ విభాగాలకు సంబంధించిన మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్‌రెడ్డి విడుదల చేశారు. బుధవారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగంతో కలిసి ఫలితాలను స్క్రీన్‌పై విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ మొదటి సెమిస్టర్ కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్‌లో 96 శాతం, ముడవ సెమిస్టర్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 76 శాతం, మూడవ సెమిస్టర్ అర్బన్ రీజనల్ ప్లానింగ్ 80 శాతం, ఐదవ సెమిస్టర్ కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 80 శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రర్ రాజేష్ కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్‌రెడ్డి, అదనపు పరీక్షా నియంత్రణ అధికారి

పరీక్ష ఫలితాలు విడుదల చేస్తున్న విసి సురేంద్రనాథ్‌రెడ్డి

డాక్టర్ ఇసి.సుప్రియ, పరీక్షల నియంత్రణ సహాయ అధికారి ఉదయ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగరాజుపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ

డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ మోసాలు చేయడంతో పాటు, ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న తొండూరు మండలం, అగడూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) గా పనిచేస్తున్న నంద్యాల వెంకట గంగరాజును తక్షణమే ఉద్యోగ విధుల నుంచి తప్పించాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం.ఓబులేసు, ఉపాధ్యక్షులు విజయ్ డిమాండ్ చేశారు. బుధవారం డిఇఒ రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగరాజు మోసపూరితమైన ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గంగరాజు ఈ ఏడాది జనవరి 24, 28వ తేదీలలో నగరం, స్మిత్ రోడ్డులో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్‌కు వెళ్లి తాను విజిలెన్స్ అధికారిగా పరిచయం చేసుకుని, అక్కడ సరైన సౌకర్యాలు లేవని పేర్కొంటూ, సదరు సంస్థ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తనకు రూ.5 లక్షలు ఇవ్వాల్సిందిగా బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. గంగరాజు వైఖరి చూసి సదరు సంస్థ వారు తాను నకిలీ విజిలెన్స్ అధికారిగా గుర్తించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. సిఐ నాగరాజు విచారణ చేపట్టి నకిలీ విజిలెన్స్ అధికారిగా అవతారం ఎత్తిన గంగరాజు పై కేసు నమోదు చేశారని చెప్పారు. నంబర్ 33/2023 ప్రకారం యాక్ట్ 448, 419, 506 ఐపిసి సెక్షన్ల కింద ఎఫ్ ఐఆర్ నమోదు చేశారన్నారు. అతనిపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ఉపాధ్యాయునిపై విద్యాశాఖ స్పందించకపోవడం దారుణమన్నారు.

రైతులు సేంద్రియ పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతులు సేంద్రియ పద్ధతులు పాటించాలని జన వికాస్ రాష్ట్ర సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎండి తాహిర్ కోరారు. బుధవారం జిల్లాలో ఉన్న మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడం ఉత్తమన్నారు. హానికర రసాయనాలు వాడకం ప్రభుత్వం నిషేదించాలని కోరారు. చిన్న పిల్లవాళ్ళ నుంచి పండు ముసలి వరకు ఇష్టంగా తినే పండు ఎదైనా ఉంది అంటే అది కేవలం మామిడి పండేనన్నారు. ఈ రోజులలో మామిడి విశిష్టత భిన్నంగా మారిందని,పూర్తి రసాయనక పండుగా మారిందని, పూత పిందే దశ నుంచి అది మన చేతికి చేరే వరకు అనేక రసాయానాలు వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యత గూర్చి మర్చిపోతున్నారని తెలిపారు. రసాయన మామిడి పండ్లు తినడం వల్లా అనేక రోగాలు, మామిడి పట్ల వున్నా ఇష్టత కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. భారత దేశ పండుగా పేరు గాంచి ప్రపంచంలోనే అధిక మామిడి దిగుబడి ఇచ్చే దేశాలలో మన దేశం ప్రథమ స్థానం ఉందని చెప్పారు.

గోశాలను ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కడప అర్బన్

నగర శివారులోని 17వ డివిజన్ బుగ్గ అగ్రహారంలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.36 లక్షలతో నిర్మించిన గోశాలను మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌లు ముంతాజ్ బేగం, నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు చంద్రహాసరెడ్డి, సుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్లికార్జున, రామలక్ష్మణరెడ్డి, వీరారెడ్డి, శ్రీరంజన్‌రెడ్డి, సూర్య నారాయణ, బాలస్వామిరెడ్డి, జమాల్‌వల్లి, శ్రీనువాసులు రెడ్డి, పాక సురేష్, లక్ష్మి రెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివయ్య, కృష్ణయ్య, రెడ్డయ్య, ఇప్పెంట రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, హరిచందన్, ఎస్ఇ రతనాల రాజు, ఎంఇ నారాయణ స్వామి, ఎఇ మనిగోపాల్‌రెడ్డి, సచివాలయం సెక్రెటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జీవనజ్యోతి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

కడప అర్బన్ : ప్రొద్దుటూరు పట్టణంలోని జీవనజ్యోతి పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనేక పాఠశాలలు జీవన్‌జ్యోతి పేరుతో నిర్వహిస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిఇఒ రాఘవరెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఎస్‌యు విద్యార్థి సంఘ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, ఎఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా బైజూస్, జెఇఇ, నీట్, ఐఐటి, మెడికల్ ఫౌండేషన్ తదితరుల కోర్సుల పేరుతో జీవనజ్యోతి స్కూల్ యాజమాన్యం విస్తృత ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రొద్దుటూరులోని రిలయన్స్, చాచా నెహ్రు, రమణ మహర్షి, సాయి పరమేశ్వర, పులివెందులలోని రిషి, జమ్మలమడుగులోని టికెఆర్, స్కూల్స్‌లను లీజుకు తీసుకుని అన్ని పాఠశాలలను జీవనజ్యోతి స్కూల్స్ పేరుతో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. యర్రగుంట్ల, ప్రొద్దుటూరు, తిరుపతిలో మరో ఎనిమిది స్కూల్లను కనీస వసతులు కల్పించకుండా లాభర్జీనే ధ్యేయంగా నిర్వహిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని తెలిపారు. గతంలో వీటిపై స్పందన ద్వారా ప్రొద్దుటూరు ఎంఇఒ, డిఇఒకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ప్రస్తుతం తమరైన స్పందించి అనుమతి లేని స్కూల్స్ లను గుర్తింపు రద్దు చేసి జీవన జ్యోతి యాజమాన్యం పై చర్యలు తీసుకుని ఆ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలని కోరారు. దీనికి స్పందించిన డిఇఒ త్వరలో సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఐఎఫ్‌బి నాయకుడు ఓబయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

కడప అర్బన్: సైబర్ నేరగాళ్లు కొత్త ఆలోచనలతో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి అన్బురాజన్ సూచించారు. ఔత్సాహిక వినియోగదారులు ఆన్‌లైన్‌లో ప్రొడక్ట్స్ కోసం వెతికే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవలి కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ప్రజలు గూగుల్ సర్చ్ ఇంజిన్ లో ఆయా కంపెనీల స్కూటర్ల వివరాల కు వెతుకుతుండటాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారని ఎస్.పి తెలిపారు. నకిలీ వెబ్ సైట్‌లు, ఫోన్ నంబర్ల ద్వారా అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆన్‌లైన్‌లో ఓ వ్యక్తి ఇటీవల ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ కొనుగోలు చేసేందుకు గూగుల్‌లో వెదకగా కంపెనీ ప్రతినిధి పేరుతో ఒక ఫోన్ నంబర్ కనబడింది. సదరు వ్యక్తితో మాట్లాడగా ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, మెయిల్ ఐడి వాట్సాప్ ద్వారా తీసుకుని, రూ.లక్షలు కడితే స్కూటర్ పంపిస్తామని మాయ మాటలు చెప్పగా నమ్మి రూ.లక్షలు తొలి విడతగా చెల్లించాడని, మరుసటి రోజు మళ్ళీ ఫోన్ చేసి రూ.20 వేలు డెలివరీ ఛార్జీలు చెల్లించాలని చెప్పి బాధితుడి నుంచి మరో సారి డబ్బులు వేయించుకున్న అనంతరం తాను మోసపోయినట్లు గ్రహించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడని వివరించారు. ప్రజలు ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసి కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య అన్నారు. బుధవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రానికి బిజెపి ఒక శని గ్రహం, వైసిపి, టిడిపి రాహు కేతువులుగా దాపురించాయని విమర్శించారు. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిందని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు స్వస్తి పలికిందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసు గెలిచిందని తెలిపారు దేశవ్యాప్తంగా హస్తంగాలి వేస్తుందన్నారు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. సమావేశంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీ యాదవ్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఎల్లయ్య, డిసిసి కార్యదర్శి సూర్యుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

వైవీయూ కమిటీలో ఎస్‌టిలను నియమించాలి

ప్రజాశక్తి - కడప

యోగి వేమన విశ్వవిద్యాలయం కార్య నిర్వాహక కమిటీలో ఎస్టీలను నియమించాలని కోరుతూ బుధవారం అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి.రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి రమణయ్య వైవీయూ విసి ప్రొఫెసర్ చింత సుధాకర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవీయూ కార్యనిర్వహక కమిటీలో ఎస్టీలకు కూడా స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వైవీయూలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎన్ఎంఆర్‌లను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. విసి సుధాకర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కడప

జిల్లాలో ఉన్న పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి ఆర్‌టిసి వారు బస్సులు ఏర్పాటు చేయాలని రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా కోరారు. మన రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలకు తిలకించడానికి. ఆర్‌టిసి వారు బస్సులు ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రదేశాలను కూడా సందర్శించడానికి. ఆర్‌టిసి వారు బస్సులు ఏర్పాటు చేయాలని పర్యాటక అభిమానులు కోరుతున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న గండికోట. సిద్దోటం కోట. ఒంటిమిట్ట దేవాలయం, పుష్పగిరిమఠం, గండి వీరాంజనేయ దేవాలయం, ఇలా ఎన్నో ప్రయాటక ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు వాటిని సందర్శించడానికి జిల్లా నుండి ఆర్‌టిసి బస్సులు నడిపితే బాగుంటుందని కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాతో రాష్ట్ర ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జునరెడ్డితో త్వరలోనే కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కడప

ముస్లింలకు పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే వారికి అదనపు భారం పడకుండా ముఖ్యమంత్రి జగన్ అండగా నిలబడడంపై ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకులు అహ్మద్‌బాషా మాట్లాడుతూ ముస్లింలకు పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే వారికి అదనపు భారం పడకుండాడ ప్రభుత్వం అండగా నిలబడడంపై వైయస్సార్ జిల్లా కడప నగరంలో ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం సోదరులకు అండగా నిలబడిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులపై అదనపు భారం పడకుండా రూ.80 వేలు అదనపు భారాన్ని ప్రభుత్వమే భరించేలా సిఎం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రూ.14.15 కోట్లను విడుదల చేసి ముస్లిం పక్షపాతిగా మరో సారి రుజువు చేశారన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సమిష్టి కృషితో పనిచేయాలి : ఆర్‌జెడి

ప్రజాశక్తి-వల్లూరు

ఉపాధ్యాయులు తమ బోధించే సబ్జెక్టులతోపాటు పాఠశాలలో అమలయ్యే వివిధ రకాల పథకాల గురించి తెలుసుకొని పాఠశాలలో ఉండే ప్రధాన ఉపాధ్యాయులతో కలిసి సమిష్టిగా కృషి చేసినట్లయితే ఎలాంటి సమస్యలైనా అధిగమించవచ్చని ఆర్‌జెడి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా మీరందరూ తప్పకుండా చక్కటి అభ్యసన కృత్యాలను ఆధారం చేసుకుని విద్యా బోధన చేసినట్లయితే ప్రతి విద్యార్థి మీరు చెప్పిన పాఠ్యాంశాన్ని అవగాహన చేసుకుంటాడని తెలిపారు. సర్కస్‌లో సర్కేస్ వారు శిక్షణ ఇచ్చి జంతువులను ఏ విధంగా తన దారిలోకి తెచ్చుకుంటాడో అదే విధంగా ఉపాధ్యాయుడు కూడా మంచి విద్యాబోధన ద్వారా విద్యార్థులను ఆకట్టుకుని తన దారిలోకి తీసుకొచ్చుకోవాలని తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా నిత్యం విద్యార్థులారా ప్రతిరోజు సబ్జెక్టు మీద అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారిని ధనలక్ష్మి, అసిస్టెంట్ అకాడమీ మానిటరింగ్ అధికారి రామాంజనేయరెడ్డి, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌జెడి వికె.రెడ్డి

ఆర్‌పిలు పనితీరు మెరుగుపర్చుకోవాలి : పీడీ

కడప: మెప్మా ఆర్పీలు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పనితీరును మెరుగుపరుచుకోవాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సురేష్‌రెడ్డి అన్నారు. పట్టణ పేదరిక నిర్మూల సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బుధవారం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థలో జిల్లా స్థాయి రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా చేపడుతున్న నవరత్నాల్లోని వైయస్సార్ ఆసరా, వైయస్సార్ సున్నా వడ్డీ, వైయస్సార్ చేయూత, టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలకు సంబంధించి విధివిధానాలను తెలుసుకొని లబ్ధిదారులైన సంఘ సభ్యులందరికీ సంక్షేమ ఫలాలు చేరుకునేలా చేయాలని పేర్కొన్నారు. మెప్మా కార్యక్రమాలపై సంఘ సభ్యులకు అవగాహన కల్పించి సంస్థ ఉన్నతికి పాటుపడాలని తెలియజేశారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు ఎఫ్రాయిమ్, గోపీనాథ్ డిఆర్‌పిల జోసెఫ్ చంద్ర శోభ, వంద సమైక్యల నుండి ఆర్పీలు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇవ్వాలి : టిడిపి

ప్రజాశక్తి-కడప అర్బన్

రాజస్థాన్ తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వంట గ్యాస్ రూ.500కు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ డిమాండ్ చేశారు. బుధవారం పాత బస్టాండ్ వద్ద ఉన్న తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం పేదరికంలో విలయతాండం ఆడుతున్న పరిస్థితిలో ఈ ప్రభుత్వంలో గ్యాస్ ధర రూ.1,205 అవుతుందని పేర్కొన్నారు. ఇది చాలా అన్యాయం అన్నారు. నాలుగు సంవత్సరాలలో గ్యాస్ ధర దాదాపు మూడింతలు పెంచారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజల పట్ల కనికరం, జాలి, విశ్వాసం ఉన్నాయా అని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం లో అన్ని ధరలు అదుపులో ఉన్నాయని మరీముంఖ్యంగా గ్యాస్ ధర రూ.450కే ఇంటి వద్దకు వచ్చేదని ప్రజలకు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రజల వద్ద వివిధ రకాల పన్నులు, జీఎస్టీ దోచుకుంటూ మరో పక్క పేద వాడు వినియోగించుకునే గ్యాస్ ధరలు అమాంతంగా పెంచి వారి రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు.ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజస్థాన్ రాష్ట్రంలో మాదిరి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి పేదవాడి ఇంటికి రూ.500కే వంట గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నజిర్, నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం, ఖాదర్ సాహెబ్, మౌలా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అక్బర్

జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

కడప అర్బన్: జడ్పీ సర్వసభ్య సమావేశం ఈ నెల 19 నుంచి 22వ తేదీకి వాయిదా వేసినట్లు జడ్పీ సీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. 22వ తేదీ ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ

కడప: విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక విద్యుత్ భవన్ నుండి డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఎస్ఇ ఎస్.రమణ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే 08562-242457 నంబర్కు ఫోన్ ద్వారా తమ ఇంటి వద్ద నుంచే తెలియజేసి సమస్యలు పరిష్కరించువాలన్నారు.

మురుగునీటి శుద్ధి కేంద్రానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థలాన్ని పరిశీలిస్తున్న జెసి గణేష్ కుమార్, అధికారులు

ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో స్థానిక దొండపాడు రోడ్డు, వలసపల్లి వంక పరిసర ప్రాంతంలో మున్సిపల్ మురుగునీటి శుద్ధి కేంద్ర ఏర్పాటుకు బుధవారం స్థలాన్ని జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ పరిశీలించారు. మురుగునీటి శుద్ధి కేంద్ర నిర్మాణానికి 1.2 ఎకరా స్థలం అవసరమని, ప్రభుత్వ స్థలం అందుబాటులో లేనందున ప్రైవేట్ స్థల సేకరణకు అయా ప్రాంత రైతులతో చర్చించి, కొనుగోలు చేసి మున్సిపల్ శాఖకు కేటాయించనున్నారు. కార్యక్రమంలోజమ్మలమడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, తహశీల్దార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు సోమాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి టి.లక్షుమయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్ .రఘురామిరెడి, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి, వాటిని పరిష్కరించుకోవచ్చని ఎంపిపి సూచించారు. సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు అందుబాటులో ఉండాలని సూచించారు.

విద్యార్థికి అధ్యాపకుల అభినందనలు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న అజంతుల్లా అనే విద్యార్థికి అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఉద్యోగం రావడంతో ఆ కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. పోస్టల్‌లో ఉద్యోగం సాధించిన అజంతుల్లా అభినందన సభను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజినేయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉద్యోగం సాధించడం అనేది సులువుగా ఉంటుందన్నారు. లక్ష్యం ప్రతి విద్యార్థిలో ఉన్నప్పుడే అనుకున్నది సాధించగలరని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

అజంతుల్లాను అభినందిస్తున్న అధ్యాపకులు

నేడు ఉప్పలూరులో స్పందన

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని ఉప్పులూరు గ్రామం సచివాలయంలో గురువారం మధ్యాహ్నం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తప్పక హాజరు కావాలన్నారు. గ్రామ, ప్రజలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు వినతుల ద్వారా తెలపవచ్చన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌లోని పాదాచారుల వంతెనను (ఫుట్ ఓవర్ బ్రిడ్జ్) ప్రొద్దుటూరు వైపు కాంపౌండ్ వాల్ దాటించి నిర్మించాలని డిమాండ్ చేస్తూ రైల్వేస్టేషన్ ఆవరణలో బుధవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఉన్న రైల్వే ట్రాక్ దాటేందుకు కాంపౌండ్ వాల్‌లో దారి ఉండేద న్నారు. దాన్ని పూర్తిగా మూసివేస్తూ గోడ నిర్మించడంతో ఎర్రగుంట్ల పట్టణం ఉత్తర, దక్షిణంగా విడిపోయిందన్నారు. ఉత్తరం వైపు మండల రెవెన్యూ, ఎంపిడిఒ కార్యాలయాలు, పోస్ట్ ఆఫీస్, స్టేట్ బ్యాంకు, గవర్నమెంట్ హాస్పిటల్, ప్రభుత్వ పాఠశాలలు వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే దక్షిణం వైపు మున్సిపల్ ఆఫీసు, జడ్పీ హైస్కూలు బాయ్స్, పోలీసుస్టేషన్ తదితర కార్యాలయాలు ఉండడం వల్ల ప్రజలు నిత్యం రైల్వే ట్రాక్ దాటి రావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నేపథ్యంలో గోడ నిర్మించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. రైల్వే ఉన్నతాధికారులు పరిశీలించి ప్రయాణికులు, ప్రజలు రైల్వే ట్రాక్ దాటకుండా పాదాచారుల వంతెనను ప్రొద్దుటూరు వైపు ఉన్న కాంపౌండ్ వాల్ అవతలికి పొడిగించి నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు మస్తాన్, సిపిఐ నాయకులు ప్రతాప్, సీనియర్ నాయకులు పి.బయన్న, టిడిపి నాయకులు రమేష రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, కొండారెడ్డి, రమేష్‌నాయుడు, మోహన్, ఫోర్ వీలర్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దానం, గఫార్ పాల్గొన్నారు.

సంతకాలు సేకరణలో అఖిలపక్ష నాయకులు

గుంత పూడ్చారు.. ధన్యవాదాలు : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కాపువీధి ఫ్యాన్సీ స్టోర్స్ సమీపంలోని నడి రోడ్డులో ఉన్న గుంతను పూడ్చినందుకు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ అధికారులకు బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. యువజన సంఘం పోరాట ఫలితంగా గుంతపై సిమెంటు వేసి మరమ్మతులు చేపట్టడంతో ప్రజలకు, వాహన దారులకు మేలు చేశారని అన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పూడ్చిన గుంత

ఈతకెళ్లి యువకుడి మృతి

ప్రజాశక్తి - వల్లూరు

పుష్పగిరి చెన్నకేశవస్వామి దర్శనానికి వెళ్లి యర్రగుంట్లకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి (38) మృతి చెందాడు. పోలీసుల సమా చారం మేరకు.. పుష్పగిరి చెన్నకేశవ స్వామి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన శ్రీకాంత్‌రెడ్డి తల స్నానం చేసేందుకు నదిలో దిగి గల్లంతయ్యాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. శ్రీకాంత్‌రెడ్డి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మృతి చెందిన శ్రీకాంత్‌రెడ్డి

విధులు నిర్వర్తిస్తూ విఆర్ఎ..

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని కదిరివారిపల్లి విఆర్ఎ పడిగెల రత్నంరాజు (50) విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన రీసర్వేకు సంబంధించి కదిరివారిపల్లి గ్రామ భూములను అధికారులతో కలిసి పనులు నిర్వర్తిస్తూ ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. వెంటనే ఆయనను ప్రొద్దుటూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది రత్నంరాజు మృతికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

రత్నంరాజు(ఫైల్‌ఫొటో)

కంప చెట్లు తొలగించి.. దారి కష్టాలు తీర్చరూ..!

ప్రజాశక్తి - ఖాజీపేట

గ్రామాల మధ్య రాకపోకలు సులువుగా సాగించేందుకు, దూరాన్ని తగ్గించేందుకు ఏర్పాటైన అంతర్గత రహదారులు పలుచోట్ల అధ్వానంగా మారాయి. ఈ అంతర్గత రహదారుల అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానిక అగ్రహారంలో ఒక్కిలేరు వాగు నుంచి కడప-కర్నూలు జాతీయ రహదారి అప్రోచ్ రోడ్డును కలుపుతూ ఏర్పాటు చేసిన అంతర్గత రహదారి చాలా అధ్వానంగా మారింది. ఈ రహదారి వెంబడి కంపచెట్లు ఏపుగా పెరిగి ఉండడం వల్ల ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంపచెట్లు తొలగించి దారి కష్టాలు తీర్చాలని వేడుకుంటున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్లాలన్నా కూడా అంతర్గత రహదారి సక్రమంగా లేకపోవడంతో కష్టాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో వక్కిలేరు వాగుపై చిన్నపాటి కల్వర్టు కూడా నిర్మించాల్సిన అవసరం ఉంది. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో కష్టాలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. వర్షాకాలంలో వక్కిలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుందని కల్వర్టు నిర్మించకపోవడంతో రాకపోకులకు వీలుండని పరిస్థితి ఉంటుందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంతర్గత రహదారి వెంబడి ఉన్న కంపచెట్లను తొలగించి కల్వర్టు నిర్మించి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అంతర్గత రహదారి వెంబడి ఏపుగా పెరిగిన కంపచెట్లు

రక్తపోటుపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సహజంగా వచ్చే వ్యాధుల్లో రక్తపోటు ఒకటని, దీనిపట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని జన విజ్ఞాన వేదిక (జెవివి) వ్యవస్థాపక నాయకులు డాక్టర్ డి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా బుధవారం ఈ వ్యాధిపై జెవివి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రక్తపోటు 120/80 ఉండాలన్నారు. అంతకంటే ఎక్కువ ఉండడం అధిక రక్తపోటుకు సూచిక అన్నారు. గుండె, రక్తనాళాలు సరిగా పని చేయకపోవడం వల్ల అధిక రక్తపోటు వస్తుందన్నారు. ఇతర అనారోగ్య సమస్యలు అవయవాల పనితీరు సరిగా లేకపోయినా రక్తపోటు వస్తుందన్నారు. అధిక రక్తపోటు వచ్చిన వారు ఆహారంలో మార్పులు చేయాలని సూచించారు. శాస్త్రీయంగా మనం తీసుకునే ఆహారంలో ఉండే కూరగాయలు ఆకుకూరల్లోని ఉప్పు సరిపోతుందన్నారు. కొవ్వుపదార్థాలు తగ్గించాలన్నారు. ప్రతిరోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ జీవనశైలని శాస్త్రీయంగా కొనసాగించినప్పుడే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. జింక్‌ఫుడ్ తీసుకోవడం మానేయాలన్నారు. రక్తపోటు నిర్ధారణ క్యాంపులు జెవివి ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెవివి ప్రధాన కార్యదర్శి సునీత, అడ్వకేట్ హరిత, కో-ఆర్డినేటర్ అజర్, అక్షయ, గుర్రప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ నరసింహారెడ్డి

మైదుకూరు మార్కెట్ కమిటీకి ప్రశంసలు

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్ర మార్కెటింగ్ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి రైతుల మన్ననలు పొందుతున్న మైదుకూరు మార్కెట్ యార్డ్‌కు అభినందనపత్రం అందింది. జిల్లాలో అన్ని మార్కెట్ యార్డుల కంటే అధికంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించిన శుభసందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి డైరెక్టర్లను, అధికార సిబ్బందిని అభినందిస్తూ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన పశువుల సంత నిర్వహణ, రైతులు పండించిన పంటలు నిల్వ ఉంచే ఏర్పాటు నిర్వహణ, మార్కెటింగ్ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంతో ముందంజలో ఉన్నామన్నారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి సహకారంతో మార్కెట్ యార్డ్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నం చేస్తామన్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న చైర్మన్, సిబ్బంది

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. స్థానిక ముఖ్య మంత్రి కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వారి సమస్యలను వివరించేందుకు వచ్చారు. ప్రతి ఒక్కరి వినతులను ఎంపీ స్వీకరించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజా సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి గడపగడపకు మనకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రయత్నిస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడానికి కూడా ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

సమస్యల వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

మాట్లాడుతున్న వరికూటి ఓబుల్‌రెడ్డి

ప్రజలు అనుకుంటే మాజీలవుతారు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రజలనుకుంటే మాజీలవుతారుకానీ, నువ్వనుకుంటే కారు అని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. బుధ వారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. లోకేష్ వంద రోజుల పాదయాత్ర సందర్భంగా ప్రవీణ్ మాట్లాడడం పూర్తి అసం బద్ధంగా ఉందన్నారు. జెండా ఊపుకుంటూ తిరిగితే నాయకుడనిపించుకోరని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డిలా అవసరార్థులను ఆదుకుంటేనే నాయకుడనిపించుకుంటారని హితవు పలికారు. ప్రవీణ్‌రెడ్డి మాట్లాడేవన్నీ ఉత్తరకుమారుని ప్రగల్భాలే అన్నారు. వాస్తవాలు మాట్లాడి ప్రజాసేవలో ముందుండి ఎదగాలని ఆయన ప్రవీణ్‌కు హితవు పలికారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలోని మైదుకూరు రోడ్డులో బుధవారం ఆయన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ప్రవీణ్ మాట్లా డుతూ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో సామాన్య ప్రజలు బతికే పరిస్థి తులు లేవన్నారు. అందుకుగల కారణాలను ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, వినోద్‌కుమార్, మెరువా మూర్తి, పెన్నానగర్ మజీద్, గోపవరం గౌస్, భగత్‌సింగ్ కాలనీ పట్నం మాబాషా, శివ, ఈశ్వర్‌రెడ్డి నగర్, చలమయ్య, రామచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుర్రపురోడ్డు.. వన్నూరమ్మ, బ్రిటిష్ వారికి రవాణా మార్గం

ప్రజాశక్తి - చాపాడు



మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె అగ్గి బండ నుంచి మూడు మైళ్ళపాటు గుర్రపు రోడ్డు ఉందని బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు. తూర్పు వైపు ముదిరెడ్డిపల్లె ప్రాంతంలో ఒక పెద్ద సైజు కొండ, ఆ కొండకు మంగళగిరి కుప్ప (బురుజు) పేరని తెలిపారు. పడమర వైపు తిప్పిరెడ్డిపల్లె ప్రాంతంలో ఉండే చిన్న సైజు కొండను మంగళగిరి కుప్ప (బురుజు) అని పిలిచేవారని కొండ కింద జనాలు తనకు చెప్పారని చరిత్రకారుడు వివరించారు. ఈ రెండు మంగళగిరి కుప్పల మధ్యలో ఉండే రహదారినే గుర్రపు రోడ్డు అని అంటారన్నారు. అగ్గి బండ నుంచి ఈ గుర్రపు రోడ్డు ఇటుకలపాడులోకి ఉందన్నారు. పాలెగత్తె వన్నూరమ్మ ఈ రహదారిని ఉపయోగించిందని స్థానికులు చెబుతారు. అగ్గి బండ నుంచి గుర్రపు రోడ్డు ఇటికలపాడు వరకు సుమారు మూడు మైళ్ళు ఉంటుందని తెలిపారు. ఈ రోడ్డు ఇప్పటికీ ఉందని ఆనాటి చరిత్రకు సజీవ సాక్ష్యమన్నారు. వన్నూరమ్మ తర్వాత బ్రిటిష్ అధికారులు తమ రవాణా కార్యకలాపాల కోసం ఈ ప్రాంతంలో ఇసుక, సున్నం తో మూడు మీటర్ల వెడల్పుతో జీపులు, గుర్రాలు వెళ్లటానికి వీలుగా ఉండేందుకు ఈ రహదారిని ఏర్పాటు చేసుకున్నారని, ఇది ఇప్పటి సిమెంట్ రోడ్డుకు సాదృశ్యంలా ఉందని తిప్పిరెడ్డిపల్లె వాసి నడిపి సుబ్బరాయుడు తనకు చెప్పారని చరిత్రకారుడు వివరించారు. బ్రిటిష్ వారు ఈ గుర్రపు రోడ్డు గుండా గుర్రాలతో వెళ్లి ఇటుకలపాడులోని గుర్రపు బావిలోని నీటిని గుర్రాలకు ఉపయోగించేవారని రమేష్ తెలిపారు.

వైసిపి ప్రభుత్వంలో కనపడని అభివృద్ధి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి కనపడడం లేదని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి సి. భూపేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మోరగుడి గ్రామ పంచాయతిలో బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా భూపేష్‌రెడ్డికి స్థానిక నాయకులు మోరగుడి మూడు రోడ్ల నుండి పెద్దమ్మ తల్లి గుడి వరకు ర్యాలీగా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన 400 కుటుంబాలు టిడిపిలో చేరాయి. గ్రామంలోని ప్రతి ఇంటికెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో మోరగుడి గ్రామ టిడిపి నాయకులు టంగుటూరి వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, కొండారెడ్డి, గని కొండారెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, చిన్న నర్సిరెడ్డి, నరసింహారెడ్డి, బాలిరెడ్డి, గ్యాస్ సత్యనారాయణరెడ్డి, సుబ్బారాయుడు (జుట్టు), పెద్ద మధు, చిన్న మధు, మోరగుడి భూపేష్ యువసైన్యం, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో భూపేష్‌రెడ్డి

ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు సాగునీరు

ప్రజాశక్తి - లింగాల

పులివెందుల నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునేలా ప్రభుత్వం నీటిని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో నిల్వ చేసిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం లింగాల కుడికాలు నుంచి లింగాల పాత చెరువుకు నీటిని సరఫరా చేసే పంప్ హౌస్‌ను ప్రారంభించారు. గతంలో లింగాలకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండే కర్ణ పాపయ్యపల్లి గ్రామం వద్ద నుంచి నీటిని పిల్ల కాలువలతో సరఫరా చేసేవారు. దీంతో ఆ కాలువ సమీపంలో ఉన్న రైతుల సాగు చేసిన పంటలు లీకేజీ నీటితో రైతులు నష్టపోతుండేవారు. అలా కాకుండా బోనాల క్రాస్ రోడ్ వద్ద నుంచి లింగాల పాత చెరువుకు ఒక కిలోమీటర్ దూరంలో నుంచి మీరు సరఫరా చేసేలా ఏర్పాటైందన్నారు. అనంతరం ప్రజలు పలు సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు. లింగాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగేశ్వర్‌రెడ్డి ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించారు. కార్యక్రమంలో పిబిసి అధికారులు, పులివెందుల ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, లింగాల ఎంపిపి శ్రీదేవి, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

పంప్‌హౌస్ ప్రారంభోత్సవంలో ఎంపీ, ప్రజాప్రతినిధులు, అధికారులు

పేపర్ బొమ్మల తయారీపై అవగాహన

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా బుధవారం విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పుట, పేపర్ క్రాఫ్ట్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పేపర్‌తో బొమ్మలు ఎలా చేయాలో రిసోర్స్ పర్సన్ హరిత చేసి చూపించారు. అనంతరం స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైబ్రరీ కృష్ణకిషోర్ ఉన్నారు

బొమ్మల తయారీపై అవగాహన కల్పిస్తున్న హరిత

రేపటి నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఈనెల 19వ తేదీ నుంచి విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణనిస్తామని జమ్మలమడుగు గ్రంథాలయాధికారి జింక చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగన్ పార్టీ జానా బెత్తెడు : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

జగన్ పార్టీ వైసిపి జానా, బెత్తెడు అని పిలవడం సమంజసమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు, బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాలనలో సిఎం జగన్ ఆయా రంగాలకు బడ్జెట్ కేటాయింపులు జానెడు చేసి బెత్తెడు ఖర్చు చేసిందని విమర్శించారు. 20019-20 నుండి 2022-23 వరకు వ్యవసాయ రంగానికి రూ.75,486 కోట్లు కేటాయించి రూ.30,487 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సాగునీటి రంగానికి రూ.61,573 కోట్లు కేటాయించగా రూ.19,199 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. గృహ నిర్మాణానికి రూ.23,108 కోట్లు కేటాయించగా రూ.5,896 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. వైద్య రంగానికి రూ.53,622 కోట్లు కేటాయించగా ఖర్చు మాత్రం రూ.30,423 కోట్లు మాత్రమే అన్నారు. విద్యా రంగానికి రూ.14,7245 కోట్లు కేటాయించగా రూ.75,319 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. సంక్షేమ రంగానికి రూ.1,80,865 కోట్లు కాగా ఖర్చు మాత్రం రూ.70,073 కోట్లు మాత్రమే అన్నారు. ఈ ప్రభుత్వానికి సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తల పెట్టవోయ్ అన్న గురజాడ సూక్తిని అమలు చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

కెసి కాలువకు నీరు విడుదల

ప్రజాశక్తి - చాపాడు

కెసి కాలువకు మళ్లీ నీటిని విడుదల చేశారు. ఏప్రిల్ చివరి వరకు కాలువకు నిరంతరాయంగా నీరు విడుదలైన విషయం తెలిసిందే. ఆరుతడి పంటలు వేసవి సీజన్‌లో వేసిన పంటలు పూర్తి కావడంతో ఏప్రిల్ చివరన కాలువకు నీటిని పూర్తిగా నిలిపేశారు. పది రోజులపాటు నీరు పూర్తిగా నిలిచిపోవడంతో ఉపాధి పనులను కూడా ప్రారంభించారు. అయితే కొన్ని గ్రామాల్లో వేరుశనగ, మినుము వంటి పంటలు చివరి దశలో ఉన్నాయని, ఒక తడికి నీరు విడుదల చేయాలని రైతులు కోరారు. ఆ మేరకు తాత్కాలికంగా కెసి కాలువకు నీటిని విడుదల చేసినట్లు డిఇ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మళ్లీ రెండు రోజులో నీటిని నిలిపేస్తామన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - దువ్వూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 17వ సామాజిక తనిఖీ బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ప్రొసీడింగ్ అధికారిగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు యదుభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. అడిషనల్ పీడీ నాగరత్నమ్మ, డివిఒ యోగాంజనేయరెడ్డి, అంబుడ్స్‌మెన్ సాంబశివారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ విజయభాస్కర్, మైదుకూరు ఎపిడి శ్రీలక్ష్మి, ఎంపిడిఒ జగదీశ్వరరెడ్డి, ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు, ఎపిఒ రామచంద్రారెడ్డి, ఇసి విజయ్‌కుమార్, రైతులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఆపదలో ఉన్న మహిళకు ఏ పాజిటివ్ రక్తాన్ని అందించినట్లు మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్‌రావు తెలిపారు. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇ.మార్గనెట్ అనే మహిళకు ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండడంతో వారు మేఐహెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావును సంప్రదించారు. ఆయన వెంటనే ఫౌండేషన్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ కామనూరు శివ సాయినాథ్‌చే 14వ సారీ రక్తదానం చేయించారు. బాధితులు రక్తదాత కామనూరు శివ సాయినాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గురురాజ శేఖర్ పాల్గొన్నారు.

టెండరు నోటీసు

నెం.09 to 25/2023-24 తేది: 17.05.2023

పులివెందుల పురపాలక సంఘము నందు అభివృద్ధి పనులకు సంబంధించి దిగువ తెలిపిన మేరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు కోరడమైనది.

వ. నెం	టెండరు నోటీసు నెం	పనుల సంఖ్య	అంచనాల మొత్తము
1	09/2023-24 State Finance Commission Grant	1	రూ.16.00 లక్షలు
2	10/2023-24 15th Finance Commission Grant	1	రూ.25.07 లక్షలు
3	11to 21/2023-24 PADA Grants	11	రూ.276.75 లక్షలు
4	22to 26/2023-24 General Funds	5	రూ.13.80 లక్షలు

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడింగ్ ప్రారంభపు తేది : 19.05.2023 సా 6.00 గం.ల నుండి
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడింగ్ ముగింపు తేది : 03.06.2023 మ 3.00 గం.ల వరకు
బిడ్స్ స్వీకరణ చివర తేది : 03.06.2023 మ. 3.30 గంటలకు
బిడ్స్ తెరచు తేది : 03.06.2023 సా 4.30 గంటలకు

పై పనులకు సంబంధించి టెండర్ల పని వివరములు మరియు తదితర వివరములు సంబంధిత అధికారులను ఆఫీసు పనివేళలలో సంప్రదించవలెయును

కమీషనరు
పులివెందుల పురపాలక సంఘము.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 75/2019

మార్తల నాగమ్మ, భర్త నారాయణరెడ్డి, వయస్సు 62సం॥లు, హిందూ, గృహిణి, డి.నెం.26/325, బంగారయ్య కొట్టాల, వసంతపేట, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
...వాది

V/s

పోలిబోయిన శ్రీదేవి, భర్త వీరభద్రుడు, వయస్సు 43 సం॥లు, హిందూ, వ్యాపారం, సాకిన్ డి.నెం.27/100-2, వసంతపేట వీధి, ప్రొద్దుటూరు టౌన్ & మండలం, కడప జిల్లా.
...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

పై నెంబరు దావాను వాది దావా బాకీ మొత్తం రూ.6,27,932-00లను రాబట్టుకొనుటకుగాను నీపైన దాఖలు చేసి ఉంటూ ఉన్నాడు. అయితే పై నెంబరు దావాయందు ప్రతివాది అయిన నీవు హాజరు అగుటకుగాను 19-05-2023వ తేదీన వాయిదా వున్నది. అట్టి దావా నందు నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట 19-05-2023వ తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమునందు తీర్మానించబడును.

వాయిదా తేది:19.05.2023

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

పి.రఘునాథరెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.